


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అన్నమయ్య

మంగళవారం | 19 ఆగష్టు 2025

పేజీలు 8






# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

-ప్రాజెక్టులకు పెద్దఎత్తున నిధుల విడుదల

2 లో

-ప్రతి చెరువు నీటితో కళకళ

-పించా ప్రాజెక్టు నుండి నీరు విడుదల చేసిన చమర్తి, కలెక్టర్ చామకూరి శ్రీధర్, మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి







**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:**
ప్రతి చెరువుకు నీళ్లు నింపి ప్రతి ఒక రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ చామకూరి శ్రీధర్, టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డితో కలిసి అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలంలోని పించా మిగతా 2లో



## వాగు వాపు

-రాత్రి పూట ఇసుక దోపిడి

-అధికారులు మౌనం

-ప్రజల హక్కులు పాదాల కింద

**వీరబల్లి మేజర్ న్యూస్:** వీరబల్లి మండలంలోని అనేక వాగులు రాత్రి పూట ఇసుక దందాలకు కేంద్రాలుగా మారాయి. గుట్టు చప్పుడు కాకుండా వాహనాల వరుసలు వాగు ల్లోకి దూసుకెళ్లి టన్నుల కొద్దీ ఇసుకను ఎత్తుకుపో తున్నాయి. అనుమతుల విషయం అడిగితే అధికారులు మాట తప్పుతున్నారు. అడిగేవారు లేరు, ఆపేవారు లేరు, ప్రశ్నించేవారు లేరు. ఈ పరిస్థితిని సద్వినియోగం చేసుకున్న దందాగాళ్లు ఏజెన్సీ చట్టాలను తుంగలోకి మిగతా 2లో

# పింఛా ప్రాజెక్టు నుండి నీటి విడుదల

2 లో

-జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి





## నేడు ఆకేపాడుకు జగన్ రాక

**రాజంపేట, మేజర్ న్యూస్**
నేడు వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాజంపేట మండలం ఆకేపాడు గ్రామానికి రానున్నారు. రాజం పేట శాసనసభ్యుల ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి సోదరుడు రాజంపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డి కుమారుడు వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నవ దంపతులను ఆశీర్వదిం చనున్నారు. జగన్ రాక సందర్భంగా ఘన స్వాగతం పలికేందుకు వైసిపి శ్రేణులు పెద్దఎత్తున సిద్ధమ య్యారు.



# టి.బి రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకం

**- మదనపల్లి టి.బి.యూనిట్ వైద్యులు డాక్టర్ శ్రీధర్ వెల్లడి**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** టి.బి.వ్యాధి రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకమని మదనపల్లి టి.బి.యూనిట్ వైద్యులు డాక్టర్ శ్రీధర్ మరియు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ,టి.బి.పర్యవేక్షకులు ప్రభాకర్ అన్నారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి ఆదేశానుసారం టి.బి.ముక్త్ భారత్ అవగాహన కార్యక్రమంలో భాగంగా సోమవారం మదనపల్లి పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఎచ్.ఐ.వి/ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో టిబి యూనిట్ మదనపల్లి,ఆర్.ఆర్.ఎస్ సంయుక్తంగా టి.బి వ్యాధి (క్షయ) అవగాహన కల్పించారు.ఈసందర్భంగా డాక్టర్ శ్రీధర్ మాట్లాడుచూ టి.బి వ్యాధి ఒక బాక్టీరియా ద్వారా వస్తుందన్నారు.రాబర్ట్ కాక్ అనీ,రెండు వారాలకు పైబడి దగ్గు,రోజు రాత్రిపూట జ్వరం రావడం,ఛాతిలో నొప్పి,గస,ఆయాసం,నీరసం,బరువు తగ్గడం,ఆకలి లేక పోవడం,గళ్ళ పడుతని,రక్తం చుక్కలు గళ్ళలో కనిపించడం వంటి లక్షణాలు ఉంటే టి.బి.వ్యాధి అని అనుమానించి ఆశా కార్యకర్తను సంప్రదించి ప్రభుత్వ అస్పత్రిలో గళ్ళ పరీక్షలు చేయించాలన్నారు.డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ టి.బి వ్యాధి ఒకరి నుండి మరొకరికి నోటి తుంపరలు ద్వారా వ్యాపిస్తుందని,ఈ నోటి తుంపరలు గాలిలో చేరి అందులోని బాక్టీరియాలను ఆరోగ్యవంతులైన మనలాంటి వారు పీల్చడం వల్ల మనకు కూడ టి.బి వస్తుందన్నారు.గళ్ళ పరీక్షలో ఒకవేళ వ్యాధి ఉందని నిర్ధారణ ఐతే ఆరు నెలలు మందులు డాట్స్ ఆధ్వర్యంలో వేసుకోవాలన్నారు.చికిత్స కాలంలో రోగికి ప్రధానమంత్రి పోషణ అభియాన్ పథకం కింద రూ.వేయి వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు.మంచి పౌష్టికాహారం తీసుకోవడానికి అని తెలిపారు.విద్యార్థులు మంచి పౌష్టికాహారం తీసుకుని వ్యాధినిరోధక శక్తిని పెంచుకుంటే టి.బి వచ్చే అవకాశం చాలా తక్కువ అన్నారు.అనంతరం విద్యార్థులు బర్త్ డే,ఫ్రెండ్ షిప్ డే వంటి సరదా వినోదాలకు డబ్బులు వృధా చేయకుండా ఒక టి.బి రోగికి పౌష్టికాహార సపోర్ట్ ఇస్తే బాగుంటుందని తద్వారా రోగిలో ఇమ్యూనిటీ పెరిగి త్వరగా కోలుకుంటారన్నారు.ఇలాంటి కార్యక్రమాలకు విద్యార్థులు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.అనంతరం విద్యార్థుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణవేణి,ఆర్ఆర్ఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పురుషోత్తం,అధ్యాపక బృందం మదనపల్లి టి.బి.యూనిట్ సిబ్బంది శాంతి,వనజ కుమారి,సుశీల,తరుణ్,సునీత,శ్వేత,జనార్ధన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశం గర్వించదగ్గ ధీశాలి నేతాజీ సుభాష్ చంద్రబోస్

**- ఎంఈఓ రెడ్డి శేఖర్ ప్రశంసలు**



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** దేశం గర్వించదగ్గ ధీశాలి, భారతదేశ స్వాతంత్రోద్యమంలో అగ్రన్యుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని మండల విద్యాశాఖ అధికారి రెడ్డి శేఖర్ పేర్కొన్నారు. సోమవారం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమాన్ని జరుపుకున్నారు.ఇందులో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెసుకు రెండుసార్లు అధ్యక్షుడిగా ఎన్నికై అహింసా విధానంతోనే సాధ్యం కాదని భావించి,కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన వీరుడని,ఆ క్రమంలోనే 11 సార్లు ఆంగ్లేయుల కారాగారంలో శిక్షణ అనుభవించిన త్యాగధనుడన్నారు.ఆజాద్ హింద్ ఫౌజ్ సేనతో ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ప్రపంచ వ్యాప్తంగా జర్మనీ,జపాన్,రష్యాలతో కలిసి భారతదేశం స్వతంత్ర ఉద్యమానికి పాటుబడిన అమరవీరుడు,దేశం గర్వించదగ్గ దీశాలి అని కొనియాడారు.ఇలాంటి మహనీయులను గుర్తుకు తెచ్చుకోవడం మనందరి విధి అన్నారు.ఈ కార్యక్రమంలో భవిత విద్యార్థులు మరియు మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పింఛా ప్రాజెక్టు నుండి నీటి విడుదల

**రాయచోటి,మేజర్ న్యూస్:** పింఛా ప్రాజెక్టు జలాశయం నుండి నీటిని విడుదల చేస్తున్న నేపథ్యంలో పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. సోమవారం పింఛా ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండి పొంగిపొర్లుతున్న దృష్ట్యా జలహారతితో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, టిడిపి నాయకులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, టిడిపి పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తదితరులతో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి నీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పింఛా ప్రాజెక్టుకు భారీ ఎత్తున వరద నీరుతో పింఛా ప్రాజెక్ట్ నిండిన నేపథ్యంలో పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. పింఛా ప్రాజెక్టు కెపాసిటీ 327.60 అడుగులకు చేరుకుందన్నారు. ప్రాజెక్టు నుండి కిందకు నీటిని విడుదల చేయడంతో కుడి కాలువ ఆయకట్టు ద్వారా 2,211 ఎకరాలకు, ఎడమ కాలువ ఆయకట్టు ద్వారా 1,562 ఎకరాలకు మొత్తం 3,773 ఎకరాలకు సాగు మరియు త్రాగునీటి అవసరాలకు నీతిని అందించడం జరుగుతోందన్నారు. ఈ ప్రాంత ప్రజలకు సాగు మరియు తాగునీటి కి ఎటువంటి నీటి సమస్య ఉండదన్నారు. వర్షాల కారణంగా వరద ముప్పును తగ్గించడానికి ఫ్లడ్ గేట్లను అర అడుగు మేర ఎత్తడం జరిగిందని కుడి, ఎడమ కాలువకు సంబంధించిన చెరువులకి నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఎడమ కాలువకు సంబంధించిన చెరువులకు నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

అదే విధంగా, ప్రాజెక్టు దిగువన ఉన్న గ్రామాల ప్రజలు మరియు పశువుల కాపరులు సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. నీటి విడుదల జరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఎస్ఈ వెంకటరామయ్య, డిఈ చెంగల్ రాయులు, తాసిల్దార్, నీటిపారుదల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం





**(మొదటి పేజీ తరువాయి)** ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వార్థం కోసం ప్రాజెక్టులను నాశనం చేసిన గత పాలకుల చేష్టల నుండి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు, రైతులకు నీటి ఎద్దడి లేకుండా చేసేందుకు, ప్రతి చెరువు నిండేలా కాలువలకు మరమ్మతులు చేస్తూ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తుందని, పింఛా ప్రాజెక్టు పరిధిలో దాదాపు 86 కోట్లు విడుదల చేసి మండలాలలోని అన్ని చెరువులు జలకళ సంతరించుకునేలా చర్యలు చేపట్టామని, భవిష్యత్తులో ప్రతి నీటి బొట్టు ఒడిసి పట్టుకొని నీటి ఎద్దడి లేకుండా ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని ఆయన తెలియజేశారు. మాటలు చెప్పడం మాయలు చేయడం తమకు చేతకాదని, పరిపాలనలో ప్రతి ఒక్కరికి మంచి చేయడమే తమ లక్ష్యమని ఆయన తెలియజేశారు. అతి త్వరలోనే అన్నమయ్య ప్రాజెక్టును కూడా పునర్ నిర్మాణానికి సిద్ధం చేసి రాజంపేట ప్రజల ఆకాంక్షలు కూడా తీరుస్తామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సుండుపల్లె మండల టిడిపి అధ్యక్షుడు కల్లె రెడ్డప్ప, మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు నాయుడు, శివరాం నాయుడు, ప్రసాద్ రాజు, మాజీ టిడిపి అధ్యక్షుడు శివకుమార్ నాయుడు, పింఛ నీటి సంఘం మాజీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, జనార్ధన్, ఎస్సీ నాయకులు చంద్రమౌళి, సురేష్ నాయుడు, స్కూల్ చైర్మన్ గౌస్ బాషా, రాయవరం ఉప సర్పంచ్ శివ రాయల్ మోహన్ నాయుడు పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## వేరువేరు కేసుల్లో కోర్టుకి హాజరైన టిఎన్ఎస్ఎఫ్ నేతలు



**రాజంపేట, మేజర్ న్యూస్:** గత వైకాపా ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థను కాపాడాలని నిరసన వ్యక్తం చేశారని నెపంతో వైకాపా ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుల్లో నేడు రాజంపేట లీగల్ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు టి.లక్ష్మీ నారాయణ తో కలిసి రెండు వేరువేరు కేసుల్లో కోర్టుకు హాజరుకావడమైనది. విచారణ అనంతరం రేపు నెల సెప్టెంబర్ 04/09/2025,23/09/2025 కి వాయిదా వేయడమైనది.


# విలేఖరులు కావలెను

**18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.**

**నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.**

**సంప్రదించవలసిన ఫోన్ నెంబర్**

**8897594213, 9515583664**



## ఆదర్శ పాఠశాలను తనిఖీ చేసిన అధికారులు

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** మండలంలోని ఆదర్శ పాఠశాలను సోమవారం అసిస్టెంట్ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పివిఎన్ కుమార్,జిసిడిఓ శిరీష,పివిఎన్ కుమార్ తదితరులు పరిశీలించారు.ఇందులో భాగంగా తరగతి గదులను,రికార్డులను తనిఖీ చేశారు.పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థుల శాతాన్ని పెంచాలని,తరగతి గదిలో విద్యాశక్తి ప్రోగ్రాంపై ఆరా తీశారు.విద్యార్థుల యొక్క నోట్ పుస్తకాలను పరిశీలించి సిలబస్ పై విద్యార్థులను అడిగి తెలుసుకుని ఉపాధ్యాయులకు పలు సూచనలు అందజేశారు.జిసిడివో శిరీష బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసి రికార్డులు పరిశీలించి మెనూ,హాస్టల్ పరిశుభ్రతను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసులు నాయక్,వార్డెన్ రెడ్డి లక్ష్మి,ఉపాధ్యాయులు రామకృష్ణ,హనుమంత్ రెడ్డి,సురేంద్ర,కేశవులు,నాగ సాయిలీల,సునీత,నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన వైఎస్ఆర్సిపి పోరాటం చేస్తుంది

**- అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు మంజూరు చేయాలి**

**- మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ డిమాండ్**




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లె పట్టణం చుట్టూ జరుగుతున్న భూ కుంభకోణంపైన న్యాయవిచారణ చేపట్టాలని,అర్హులైన పేదలకు ప్రభుత్వం ఇంటిపట్టాలి ఇచ్చే వరకు మదనపల్లెలో పేదల పక్షాన వైసిపి పోరాటం చేస్తుందని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.సోమవారం మదనపల్లె మున్సిపాలిటీ 6,25వ వార్డులలో నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ – మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు.కూటమి ఏడాది పాలనలో సూపర్ సిక్స్ పథకాల అమలుపైన ప్రజల నుంచి నిస్సార్ అహమ్మద్,వైసిపి నాయకులు వివరాలు సేకరించారు.ఇచ్చిన హామీలు అమలు చేయక ప్రజలను చంద్రబాబునాయుడు మోసం చేస్తున్నారని విమర్శలు గుప్పించారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ మదనపల్లె పట్టణం చుట్టూ విలువైన భూములు కొంతమంది దళారీలు పేదలకు ఫేక్ పట్టాలతో అంటగట్టి మోసం చేస్తున్నారని ఆరోపించారు.అనపగుట్ట,కోళ్ళబైలు,జగన్ కాలనీ,వైయస్సార్ కాలనీ,పోతబోలు పంచాయతీలలో దళారుల పెత్తనం ఎక్కువయింది.భూ కబ్జాలకు పాల్పడుతున్నారు.గతంలో 10,15 సంవత్సరాల క్రితం పని చేసిన ఎమ్మార్వోలు,తహసీల్దార్ల సంతకాలతో పట్టాలు తెచ్చుకుని ఇవి మావేనంటూ మోసాలు చేస్తున్నారు.అప్పుడు ఇచ్చారు,ఇప్పుడు మేము కట్టుకుంటామని,భూములు చదును చేస్తున్నారని,డూప్లికేట్ పట్టాలు తీసుకుని భారీగా భూ కబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు.దళారీలు ఎక్కువ అయిపోయారని,డుప్లికెట్ పట్టాలపైన విచారణ చేయడంతోపాటు పాత ఎమ్మార్వోలు,తహసీల్దార్లు ఇచ్చిన పట్టాలపై విచారణ కమిటీ వేయాలన్నారు.ఇంటి పట్టాల మంజూరుకు సంబంధించిన అన్ని రిజిస్టర్లు వున్నాయా అని ప్రశ్నించారు.నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరారు.దళారులు స్థలాలు తీసుకుని రూ.5 నుంచి 30 లక్షల మధ్యలో అమ్మి పేదలను మోసం చేస్తున్నారని ఆరోపించారు.మదనపల్లె చుట్టూ జరుగుతున్న ఈ భూ స్కాంపైన జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టాలని కోరారు.అర్హులైన వారికి న్యాయం చేసే వరకు పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి,వి.ఎస్.రెడ్డి,6వ వార్డు కౌన్సిలర్ కొండుపల్లి ప్రసాద్ బాబు,25వ వార్డు కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## పింఛా ప్రాజెక్టు నుండి నీటి విడుదల - ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



రాయచోటి,మేజర్ న్యూస్:పింఛా ప్రాజెక్టు జలాశయం నుండి నీటిని విడుదల చేస్తున్న నేపథ్యంలో పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. సోమవారం పింఛా ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండి పొంగిపొర్లుతున్న దృష్ట్యా జలహరతితో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, టిడిపి నాయకులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, టిడిపి పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తదితరులతో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి నీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. . గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పింఛా ప్రాజెక్టుకు భారీ ఎత్తున వరద నీరుతో పింఛా ప్రాజెక్ట్ నిండిన నేపథ్యంలో పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. పింఛా ప్రాజెక్టు కెపాసిటీ 327.60 %వీఆఖీ% కు చేరుకుందన్నారు. ప్రాజెక్టు నుండి కిందకు నీటిని విడుదల చేయడంతో కుడి కాలువ ఆయకట్టు ద్వారా 2,211 ఎకరాలకు, ఎడమ కాలువ ఆయకట్టు ద్వారా 1,562 ఎకరాలకు మొత్తం 3,773 ఎకరాలకు సాగు మరియు త్రాగునీటి అవసరాలకు నీటిని అందించడం జరుగుతోందన్నారు. ఈ ప్రాంత ప్రజలకు సాగు మరియు తాగునీటి కి ఎటువంటి నీటి సమస్య



ఉండదన్నారు. వర్షాల కారణంగా వరద ముప్పును తగ్గించడానికి ఫ్లడ్ గేట్లను అర అడుగు మేర ఎత్తడం జరిగిందని కుడి, ఎడమ కాలువకు సంబంధించిన చెరువులకి నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఎడమ కాలువకు సంబంధించిన చెరువులకు నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా, ప్రాజెక్టు దిగువన ఉన్న గ్రామాల ప్రజలు మరియు పశువుల కాపరులు సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. నీటి విడుదల జరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఎస్ఈ వెంకటరామయ్య, డిఈ చెంగల్ రాయులు, తాసిల్దార్, నీటిపారుదల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న చౌకదుకాణాలపై చర్యలు తీసుకోండి

**- బహుజన యువసేన అధ్యక్షులు పునీత్ డిమాండ్**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లి మున్సిపాలిటీ మరియు మండలంలో నియమ,నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ,ప్రజలను దోపిడీ చేస్తున్న చౌక దుకాణాల డీలర్లపై చర్యలు తీసుకోవాలని బహుజన యువసేన ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు.అనంతరం సబ్ కలెక్టర్ ఏవోకి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ మాట్లాడుతూ చౌకదుకాణాల డీలర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతినెల 26వ తేదీ నుండి 1 తేదీ వరకు మరియు వృద్ధులకు ఇంటిదగ్గరకే చేయాలని,కానీ మదనపల్లిలో చాలాచోట్ల డీలర్లు అలా ఎవరు చేయడం లేదని,ప్రభుత్వం నిర్ణయించిన ఉదయం 8 గంటల 12 గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 1 గంట నుండి రాత్రి 7 గంటల వరకు డీలర్లు అందుబాటులో ఉండాలని,కానీ చాలా వరకు డీలర్లు వారికి నచ్చిన సమయాల్లో అందుబాటులో ఉంటూ వారు అందించినప్పుడే రేషన్ తీసుకోవాలని ప్రజలను దుర్భాషలాడుతూ తీవ్ర ఇబ్బందికి గురి చేస్తున్నారన్నారు.అలాగే చౌక దుకాణాలలో తప్పనిసరిగా ధరల పట్టిక ఏర్పాటు చేసి సరుకుల ధరలను తెలియపరచాలని,కానీ మదనపల్లెలో ఏ రేషన్ షాప్ దగ్గర కూడా ధరల పట్టికను ఏర్పాటు చేయకుండా డీలర్లకు నచ్చిన రేట్లకు సరుకులను అమ్ముతూ ప్రజలను దోచుకుంటున్నారని విమర్శించారు.శాఖల వద్ద అనుమతి పొందిన వెయింగ్ మిషన్ కాకుండా,సొంత వెయింగ్ మిషన్ల ద్వారా సరుకులను తూకాలు వేసి,సరుకుల తూకాలలో రెండు మూడు కేజీల వరకు తక్కువ తూకాన్ని వేస్తూ పేద ప్రజలను మోసం చేస్తున్నారని,ప్రతి చౌక దుకాణాల దగ్గర త్రాగునీరు,బల్లలు అలాంటి వసతులు కచ్చితంగా ఏర్పాటు చేయాలని,ఏ చౌక దుకాణాల దగ్గర కూడా ఇలాంటి వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు.కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చౌక దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి,ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ ప్రజలను దోచుకుంటున్న డీలర్లపై చర్యలు తీసుకోవాలని పునీత్ కోరారు.ఈ కార్యక్రమంలో బహుజన్ యువసేన బీవైఎస్ నాయకులు జిలాని బాషా,శ్రీనివాసులు,శశి కుమార్,వినయ్,కార్తీక్,శశి, బాలకృష్ణ, త్రిలోక్,ఉదయ్,గౌతమ్,మనోజ్,సాయికిరణ్,రాజేష్,హరి తదితరులు పాల్గొన్నారు.

## వాహన మిత్ర అమలుచేసి ఆటో డ్రైవర్లను ఆర్థికంగా ఆదుకోవాలి

**-ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్**
**అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు**

**రాజంపేట, మేజర్ న్యూస్:** ఆటో డ్రైవర్స్ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఆగస్టు 20 రాజంపేట సబ్ -కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా విజయవంతం చేయాలని అధ్యక్షులు నాగేశ్వరావు కోరుతూ సోమవారం పాత బస్టాండ్ లో ఆటో డ్రైవర్స్ తో మాట్లాడుతూ ప్రమాదాల నివారణ పేరుతో 7 సంవత్సరాలు జైలు శిక్ష, 10 లక్షల రూ?లు జరిమానా విధిస్తూ కేంద్ర ప్రభుత్వం చేసిన నూతన మోటారు యాక్ట్ చట్టం – 106(1)(2) ను వెంటనే రద్దు చేయాలి.రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు, మోటారు కార్మికులకు 15 వేల రూ?లు వాహన మిత్ర పథకాన్ని వెంటనే అమలు చేయించాలి. భారీగా జరిమానాలు పెంచే జి.వొ. నెం.21 మరియు 31ను రద్దు చేయాలి.ఆటో మరియు మోటారు వాహనాలపై ఉన్న పాత పోలీసు రవాణా ఇ-చలానాలు రద్దు చేయాలి. ఆటోడ్రైవర్లు మోటారు కార్మికులకు పి.యఫ్, ఇ.యస్.ఐ., పెన్షన్తో కూడిన రాష్ట్ర సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి. డీజిల్, పెట్రోల్, సి. యన్.జి., ఎల్.పి.జి. గ్యాస్ ధరలు తగ్గించాలి. డ్రైవర్లకు వ్యక్తిగత, ప్రమాద భీమా పాలసీ 10 లక్షల రూ?లు అమలుచేయాలి. పెట్రోలు, డీజిల్ ధలను జి.యస్.టి. పరిధిలోకి తేవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ నాయకులు సురేష్. నాయుడు నాయక్.కొడయ్. ఆకాష్ హరి. నరసింహ. మహమ్మద్ పి తదితరులు పాల్గొన్నారు.



# దాడి చేసిన వారిపై అంకయ్య చౌదరి ఫిర్యాదు..



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** తూర్పు రాయలసీమ శాసనమండలి పట్టభద్రుల నియోజక వర్గానికి జరిగిన ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా మక్కెన అంకయ్య చౌదరి 2023 సంవత్సరంలో పోటీ చేసి, సదరు ఎన్నికల రోజైన, 13-03-2023 తంబళ్లపల్లి నియోజక వర్గంలో కొన్ని బూతులు పరిశీలించిన పిదప తంబళ్లపల్లి పోలింగ్ కేంద్రంకి పోయే సరికి అప్పుడు కొంత మంది ఓటర్లు బూత్ లో వున్నారు. వారి దగ్గర ఐడి కార్డులు కూడా లేకుండా వచ్చి ఓటు అడుగుతూ ఉంటే, అడ్డు చెప్పి వారిని దొంగవోటర్లుగా గుర్తించి దొంగ ఓట్లు వేయకుండా వెనిక్కి పంపడంతో సమయం అయిపోయిన తరువాత కూడా వైస్సార్సీపీ పార్టీ నాయకులు దొంగ ఓటర్లను యదేచ్చగా బూత్ లోపలకి పంపిస్తున్నారు దానికి అభ్యతరం చెప్పటంతో వైస్సార్సీపీ చెందిన కొందరు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ వారు దాడి చేసి కొట్టుచుండగా ప్రాణ భయంతో పెద్దగా కేకలు వేయగా, అక్కడే వున్న తెలుగుదేశం పార్టీ నాయుకులు రెడ్డప్ప రెడ్డి , బేరి శ్రీను, బిఎంఆర్ రెడ్డప్ప, బీఎంర్ , మదన్ మోహన్, వాళ్ళు మరియు పోలీసుల వారి దాడి నుండి కాపాడి కారులో ఎక్కించి తంబళ్లపల్లె నుండి బయలుదేరగా, సుమారు 30 మందికి పైగా వైస్సార్సీపీ చెందిన వారు, సుమారు 10 కార్లలో వెంటాడుతూ ఒక కారు అడ్డం పెట్టగా కారు ఇన్నోవా (ఏపీ 04బీబీ 2259)కు సుమారు సాయంత్రం 5 గంటల సమయంలో ముదివేడు వచ్చేసరికి రోడ్ కి అడ్డముగా ఒక కారు ఒక ఆటో అడ్డం పెట్టి వున్నారు, అక్కడ నుండి ముందుకి పోవటానికి వీలులేకుండా చేయటంతో నా కారు అక్కడ నిలిపి వేయగా, వెనుకాల వెంబడిస్తున్న కారులో నుండి కొంత మంది దిగి నా కారు దాడి చేసిన వారిపై చర్యలు చేపట్టాలని ములకలచెరువు ఎస్సై నరసింహుడుకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి, నాయకులు సీడ్ మల్లికార్జున నాయుడు, రెడ్డప్ప రెడ్డి, బేరి శ్రీనివాసులు, మస్తాన్ రెడ్డి, రామాంజులు, ప్రసాద్ రెడ్డి, కెవి రమణ, ఎర్రగుడి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్‌ఎస్ అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలి

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పిజిఆర్ఎస్ అర్జీలకు సకాలంలో,నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్క రించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్ : ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు.

ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు : పీలేరు టౌన్ పరిధిలోని బాలాజీ నగర్ అజంతా వీధికు చెందిన ఎస్.భాషా సాహెబ్ తనకు రెండు చెవులు వినపడని, తనకు వినికిడి యంత్రాన్ని మరియు వికలాంగుల పెన్షన్ ఇప్పించవలసిందిగా జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు. వాల్మీకిపురం కు చెందిన హెచ్.రామచంద్ర తండ్రి హెచ్.చిన్నప్ప తనకు కలిగిరి మండలం గుండ్లూరు నందు ఖాతా నెంబర్ 1655 నందు 1484/1ఏ నందు ఒక ఎకరా భూమి కలదని అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం డబ్బులు వాల్మీకిపురం మండలం మంచూరు గ్రామస్తులైన రామేశ్వర స్వామి అకౌంట్ నందు జమ కావడం జరుగుతున్నదని ఈ విషయాన్ని పరిశీలించి పీఎం కిసాన్ పథకం డబ్బులు ఇప్పించ వలసిందిగా జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# నాణ్యమైన విద్యాబోధన,అత్యుత్తమ ఫలితాలకు కేరాఫ్ ఆదిత్య డిగ్రీ కళాశాల

## - విద్యతోపాటు క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రోత్సాహం



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** నాణ్యమైన విద్యాబోధన,అత్యుత్తమ ఫలితాలకు, క్రమశిక్షణకు కేరాఫ్‌గా తంబళ్లపల్లె నియోజకవర్గం,బి.కొత్తకోట పట్టణంలోని రంగ సముద్రం రోడ్డు నందు గల ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రసిద్ధిగాంచింది.ఈ సందర్భంగాసోమవారం కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడే కోర్సులు తమ కళాశాలలో అందుబాటులోఉన్నాయన్నారు.అదేవిధంగా శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ గుర్తింపు,అనుభవం కలిగిన అధ్యాపకులచే బోధన,అధునాతనమైన ల్యాబ్ సౌకర్యం మా కళాశాల ప్రత్యేకత అన్నారు. ముఖ్యంగా తమ కళాశాలలో బీసీఏ డేటా సైన్స్,బీసీఏ జనరల్,బీసీఏ ఆర్టిఫికల్ఇంటెలిజెన్స్,బీఎస్సీకంప్యూటర్ సైన్స్, బీఎస్సీబయోటెక్నాలజీ,బీకాం కంప్యూటర్ అప్లికేషన్, గ్రూపులో అందుబాటులో ఉన్నాయ న్నారు.ఈ గ్రూపులకు ప్రస్తుతం మంచి డిమాండ్ ఉందన్నారు. అదేవిధంగా ప్రతి సెమిస్టరులో ప్రతి గ్రూపు నందు విద్యార్థులుయూనివర్సిటీ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించడంగర్వకారణ మన్నా రు. అంతేకాకుండా తమ విద్యార్థులకు విద్యతో పాటుక్రీడలు, సాంస్కృతికకార్యక్రమాలలో ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్నా మన్నారు.కావున నియోజ కవర్గ పరిధిలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులువారిపిల్లలనుతమ కళాశాలలో చేర్పించి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు.మరిన్నివివరాలకు 8309995387, 9966655167,08582-294123అనే నెం బర్ల ను సంప్రదించాలనికోరారుఅడ్మిషన్లు ప్రారంభమైనవి.





# గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో విశ్వేశ్వర నాయుడు



**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలోని సిఓ కమ్మపల్లి గ్రామం నందు సోమవారం గ్రామదేవతల విగ్రహాలప్రతిష్టసందర్భంగా పెద్దఓరం పోడు చెరువు నీటి సంఘం ఉపాధ్యక్షులు ఓరుగంటి ధర్మ తేజ గ్రామస్తులు ఆహ్వానం మేరకు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వ హించిన అనంతరం తీర్థప్రసాదాలను మాజీ టిడిపి ఇంచార్జీ,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు స్వీకరించారు. అనంతరం కస్తూరి విశ్వనాథ నాయుడుతో పాటు ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడుని పలువురు ముఖ్య నాయకులను పెద్దఓరంపాడు చెరువు నీటి సంఘం ఉపాధ్యక్షులు ఓరుగంటి ధర్మ తేజ గ్రామ ప్రజలు వారు ఇరువురుని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కస్తూరి విశ్వనాథ నాయుడుతో పాటు తెలుగుదేశం పార్టీ ముఖ్య కూటమి నాయకులు కార్యకర్తలు బంధు మిత్రులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఎస్ ఐ మల్లికార్జున రెడ్డి



**నందలూరు మేజర్‌న్యూస్:** ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు చెయ్యేరు నదికి నీటి ప్రవాహం వచ్చే అవకాశం ఉందని ఆ ప్రతలకు వెళ్లరాదని మండల ఎస్ఐ మల్లికార్జున రెడ్డి తెలిపారు. గత నాలుగు రోజులుగా కురిసిన తుఫాన్ కు ఫించా డ్యాం గేట్లు ఎత్తి నీటిని దిగున ప్రాంతాలకు వదిలే పరిస్థితి ఉందని అధికారులు తెలిపారని కనుక ఎవరు చెయ్యేరు నదిలోని వెళ్లరాదని సూచనలు జారీ చేశారు. నది పరివాహక ప్రాంతం పాటూరు నుండి పొత్తపి వరకు ఉన్న ప్రజలు గమనించాలని కోరారు. ఎప్పుడైనా నదిలోనికి భారీగా వరద నిరు వచ్చే ప్రమాదం ఉన్నాదని ఎస్ఐ అన్నారు.

# ఏడబ్ల్యుడితోనే సమర్థవంతమైన వరి సాగు

## అడిషనల్ డిపిఎం వసంత కుమారి

**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ :** రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు పొందేందుకు అవసరమైన వరి సాగు, అనుకూలమైన ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో ప్రత్యామ్నాయ ఆడి, ఎండ బెట్టు పద్ధతిలో సాగు చేసుకుంటే సమర్థవంతమైన వరి దిగుబడిని పొందవచ్చని ప్రకృతి వ్యవసాయ అడిషనల్ డీపీఎం వసంతకుమారి అన్నారు. సోమవారం ఒంటిమిట్టలోని స్థానిక రైతు సేవా కేంద్రంలో ఆమె రైతులకు ఏడబ్ల్యుడి పద్ధతిలోవరిసాగుఎలాచేయాలోఅవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి సాగు చేసే రైతులు పాత పద్ధతిలో కాకుండా ప్రకృతి వ్యవసాయం పద్ధతిలో ఏడబ్ల్యుడి ద్వారా వరి పంటనుఆడిలేదాపొడిపద్ధతుల ద్వారాసాగు చేస్తే 30% నీటిని ఆదాయం చేయవచ్చుఅనిఅన్నారు.ఈపద్ధతిలో పంట సాగు చేస్తే పిలకలు అధిక శాతంలో రావడంతో పాటు, పురుగులు తెగుళ్లను అడ్డుకునే సామర్థ్యం పెరగడంతో పాటు, అధిక దిగుబడికి దోహదపడుతుందని అన్నారు. ఏ డబ్ల్యుడి పద్ధతి ద్వారా వరి సాగు చేసే రైతులకు 4 ఇంచు పివిసి పైపు అడుగు ఇవ్వడంజరుగుతుందనితెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొనితక్కువపెట్టుబడితోఎక్కువఆదాయాన్ని అర్థించాలని కోరారు. ఈకార్యక్రమంలోఏపీపీఎం, ఏవో, ఎంటి, ఎన్ఎఫ్ఏ రైతులు పాల్గొన్నారు.



# నూతన పరిశోధనలు,ఆవిష్కరణలపై విద్యార్థులు దృష్టి సారించాలి

మిట్స్ యూనివర్సిటీలో అట్టహాసంగా తరగతులు ప్రారంభం - ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన రియా హుమెనైడ్ రోబో



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా, మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు బి.టెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులను సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాంత్ కె.అరిమనిత్య,చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, క్సజార్ప్ ల్యాబ్స్,బెంగళూరు పాల్గొన్నారు. యూనివర్సిటీ ప్రో-ఛాన్సలర్ ఎన్.ద్వారకానాథ్,వైస్ చాన్సుల్లర్ (ఇంచార్జి) డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ కె.అరిమనిత్య మాట్లాడుతూ విద్యార్థులకు టెక్నాలజీపై అవగాహన పెంచుకోవాలన్నారు.ప్రస్తుత కాలంలో టెక్నాలజీపై ఎంత పట్టు ఉంటే మనకు ఫ్యూచర్ అంత బాగుటుందని ఆయన అన్నారు.పరిశ్రమలకు తగ్గట్టుగా విద్యార్థులు టెక్నాలజీ పట్టు సాధించాల న్నారు. పరిశ్రమంలో ఉన్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులు చదవాలని ఆయన అన్నారు.ప్రస్తుతం ఉన్న టెక్నాలజీలో రోబోటిక్స్, డ్రోన్ టెక్నాలజీ, ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ మొదలైన వాటిపై పట్టు ఉండాలని ఆయన అన్నారు. విద్యార్థుల దశ చాలా ముఖ్యమని,మన 100 సంవత్సరాల భవిష్యత్ నిర్ణయం ఈ నాలుగు సంవత్సరాలలో ఇమిడి ఉందని ఆయన అన్నారు. యూనివర్సిటీలోని ల్యాబులను,అధ్యాపకులను, ఇంటెర్షిపులు, అంతర్జాతీయ సదస్సులను మొదలైన వాటిని సకాలంలో వాడుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రియా హుమెనైడ్ రోబో విద్యా ర్థులకు ఆకర్షణీయంగా నిలిచింది. యూనివర్సిటీ గురుంచి విద్యార్థులకు వివరించింది.విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు రోబో చక్కటి సమాధానాలును ఇచ్చింది. విద్యార్థులు ఎంతో ఆసక్తిగా రోబోను అలరించారు.ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.కళాశాల యూనివర్సిటీ ప్రో-ఛాన్సలర్ ఎన్.ద్వారకానాథ్ మాట్లాడుతూ యూనివర్సిటీలో చేరిన విద్యార్థులను తమపై ఉన్న నమ్మకంతో తమ



పిల్లలను ఇక్కడ చేర్చిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేసారు. యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్‌మాట్లాడుతూవిద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ ను పెంపొందిచుకోవాల న్నారు.మా యూనివర్సిటీలో నాణ్యత మైన విద్యను విద్యార్థులకు అందిస్తామని ఆయన అన్నారు. విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో ఇంటర్న్షిప్ లను అందజేస్తున్నా మని, విద్యార్థులు పరిశోధన రంగంలో రాణించాలన్నారు.విద్యార్థులు ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్స్,డేటా సైన్స్,బ్లాక్ చైన్ మరియు మెషిన్ లెర్నింగ్ వంటి నూతన సాంకేతిక అంశాలపై అవగాహనపెంచుకోవాలన్నారు.విద్యార్థులు పరిశోధన రంగంలో రాణించాలని పరిశోధనలపై దృష్టి సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫిర్యాదు దారులకు బాసటగా నిలవండి

బాధితుల సమస్యలను చట్టపరిదిలో పరిష్కరించాలి - పోలీసు అధికారులను ఆదేశించిన, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:**
అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడుసోమవారం 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చినఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు,తల్లిదండ్రులకు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు,అధికవడ్డీలు,ఆన్లైన్ మోసం, ప్రేమపేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, పిర్యాదుదారులకు బాసటగా నిలవాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకుని, తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపించాలని, ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు.



వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటు వంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. సదరు ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు.

# రౌద్రాల అంకాలమ్మ ఆలయ చైర్మన్‌గా కోడి రామకృష్ణారెడ్డి నియామకం

**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి నేతృత్వంలో శ్రీ రౌద్రాల అంకాలమ్మ ఆలయ చైర్మన్‌గా కోడి రామకృష్ణారెడ్డి, పాలకవర్గ సభ్యులతో సాంప్రదాయంగా ప్రత్యేక పూజలు అర్చనలు ఆలయ కమిటీ నిర్వాహకులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఆలయ కమిటీ చైర్మన్, 1)కె.రామకృష్ణారెడ్డి ఓసి, కమిటీ సభ్యులు 2)పి. పోతయ్య ఎస్సీ, 3)కె.శాంతకుమారి ఎస్టి, 4)ఎన్. నాగరత్నమ్మ బీసీ,5) కె. చంద్రలేఖ బిసి, 6) కె. అనసూయమ్మ బీసీ, 7) పి. మహాలక్ష్మి బిసి, 8) కె. రామయ్య బిసి, 9) కె. వెంకటరమణ బిసి, 10) ఎస్. హరీష్ బాబు ఓసి, 11) జి. వెంకటరమణ ఓసి, 12) పి. భాస్కర రెడ్డి ఓసి, నూతన పాలకమండలి సభ్యులతో అత్యంత వైభవంగా ఆర్యవైశ్య కల్యాణ మండపంలో కొత్త కమిటీ కొలువుదీరింది. పాలకవర్గం ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి సమక్షంలో సంబంధిత అధికారులు ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం బాధ్యతలుస్వీకరించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ కమిటీ చైర్మన్ తో పాటు



కమిటీ సభ్యులు సమన్వయంతో సమిష్టిగా నిజాయితీగా పారదర్శకతతో పనిచేసి శ్రీ రౌద్రాల అంకాలమ్మకరుణకటాక్షంతోనే మీకు ఈ పదవులు దక్కాయని, ఆలయ ప్రతిష్టను పెంచాలని, అభివృద్ధికి కృషి చేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని సూచించారు.ఈ పదవులు రెండేళ్ల పాటు కొనసాగుతాయని తర్వాత కొత్తవారికి అవకాశం కల్పిస్తామని ప్రతి ఒక్కరూ సమన్వయంపాటించాలని,కష్టపడిన ప్రతి కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి అవకాశం కల్పిస్తానని సభాముఖంగాతెలియజేశారు అన్నారు.నూతనంగా ఎన్నికైనఆలయ కమిటీ చైర్మన్ కోడి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి సాయశక్తుల శక్తి వంచనలేకుండాతమవంతుకృషిచేస్తానని, అన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించి ఈగొప్ప అవకాశంకల్పించినఎమ్మెల్యేకిషోర్ కుమార్ రెడ్డికు,కూటమిశ్రేణులకుకృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలోప్రజాప్రతినిధులుకూటమి నాయ కులు కార్యకర్తలు మహిళలు నల్లారి అభిమానులు పెద్ద ఎత్తునపాల్గొనికార్యక్రమాన్నివిజయవంతం చేశారు.

# ఓపీడీ సేవలు కొత్త భవనంలోకి మార్పు

- ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ పవన్



**కలికిరి మేజర్‌న్యూస్:** ఓపిడి సేవలను కొత్త భవనంలోకి మార్పు చేసినట్లు ఆస్పత్రి సూపరేండెంట్ డాక్టర్ పవన్ తెలిపారు. ఇటీవల ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి చే సామాజిక ఆరోగ్య కేంద్రం కొత్త భవనాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. కలికిరి ఆసుపత్రి కమిటీ సభ్యులు డాక్టర్ వెంకట్రమణ రెడ్డి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఎమ్మెల్యే సూచనల మేరకు ఓపిడి సేవలు కొత్త భవనంలోకి మార్పు చేయవలసిందిగా వైద్యాధికారులకారులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ వై పవన్ కుమార్‌తో కలిసి ఆసుపత్రికి వచ్చే రోగులకు అంకిత భావంతో సేవలు చేయాలని, సాదరంగా మసలుకోవాలని ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. పాత భవనం మరమ్మత్తులో ఉండటం వల్ల తాత్కాలికంగా కొత్త భవనంలో మాత శిశు వైద్య సేవలు, ఎక్స్ రే, ల్యాబ్ సేవల తో పాటు ఓపి సేవలు, వార్డ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఆస్పత్రికి విచ్చేసిన రోగులు కొద్ది రోజులు సహకరించవలసిందిగా తెలిపారు. పాము కాటుకు, కుక్క కాటు కి సంబంధించిన మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.హార్ట్ ఎటాక్ కి సంబంధించిన నలభై వేల విలువ చేసే టెనెక్టప్లేస్ ఇంజెక్షన్ అందుబాటులో ఉందని గుండె నొప్పి వచ్చినప్పుడు ఈసీజీ తీసుకొని అవసరమైతే వైద్యులు ఆ ఇంజెక్షన్ ఇస్తారని, ఈ సదుపాయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ వై పవన్ కుమార్, డాక్టర్ ఉదయ్ కిరణ్, డాక్టర్ ఆశాలత, డాక్టర్ శశి కుమార్ రాజు, డాక్టర్ అన్వేష్, డాక్టర్ సిమ్రన్ ,ఇంచార్జ్ హెడ్ సిస్టర్ వనజ ,రేడియోగ్రాఫర్ వెంకటరమణ మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి



ఎస్సై నరసింహా రెడ్డి

**వీరబల్లి, మేజర్‌న్యూస్ :** వీరబల్లి మండలం వినాయక చవితి పండగ పురస్కరించుకుని ఉత్సవాలకు పోలీసు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్సై నరసింహారెడ్డి పేర్కొన్నారు. వీరబల్లి మండలంలో పోలీసు స్టేషన్లో సోమవారం ఆయన మాట్లాడుతూ నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాలకు నిర్వాహకులు ముందస్తు అనుమతులు తప్పని సరిగా తీసుకోవాలన్నారు. శాంతియుత వాతావరణంలో దైవ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాల న్నారు. ఆ కార్యక్రమాలు పూర్తి బాధ్యత కమిటీ వారిదేనని తెలియజేశారు. ఊరేగింపు, నిమజ్జన సమయంలో ఎవరైనా మద్యం తాగి ప్రజాశాం తికి భగ్నం కలిగిస్తే వారిపై చర్యలు తీసుకోను న్నట్లు తెలిపారు. నిర్వాహకులు ఊరేగింపు, వాహనం, డ్రైవర్ల వివరాలను ముందస్తుగా పోలీసులకు అందజేయాలని తెలియజేశారు. వినాయక చవితి పండగను భక్తిశ్రద్ధలతో జరుపు కోవాలని ఆకాంక్షించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే మా బాధ్యత

తాహసిల్దార్ స్పందనరెడ్డి

**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక పై వాటిని పరిష్కరించే విధంగా చూడడమే మా బాధ్యత అని చిట్వేలు తాసిల్దార్ స్పందన రెడ్డి, తెలిపారు. సోమవారం, తాసిల్దార్ కార్యాలయంలో అధికారులతో కలిసి ప్రజాసమస్యలపరిష్కారవేదికపైఆమె మాట్లాడుతూ ఉన్నత స్థాయి అధికారులు సూచించిన ప్రకారం ప్రజా సమస్యలపై స్పందిస్తూ ముందుకెళుతున్నామని వారి సమస్యల పరిష్కార దిశగా ముందుకు వెళ్తామన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలు పలువురు అధికారులు అక్కడికిచేరుకుని ఉన్నత స్థాయి అధికారుల టెలికాన్ఫిడెన్స్ వింటూ సమస్యలు తెలిపినప్పుడు వాటిని పరిష్కరించే దిశగా ముందుకు వెళ్లేందుకు అందరూ సన్నద్ధమయ్యారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



# శ్రీబోయకొండ గంగమ్మ దేవస్థానం పాలకమండలికి దరఖాస్తులు ప్రారంభం

– అట్టహాసంగా మాదిరాజు లక్ష్మీరాజు (పతిరాజు) దరఖాస్తు – ఈఓ ఏకాంబరానికి నామినేషన్ పత్రాలు అందజేత – పెద్దఎత్తున హాజరైన కూటమి నాయకులు,అభిమానులు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** చిత్తూరు జిల్లా,పుంగనూరు నియోజకవర్గం,చౌడేపల్లి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీబోయకొండ గంగమ్మ దేవస్థానం పాలకమండలి సభ్యులుగా ప్రముఖ పారిశ్రామికవేత్త,తెలుగుదేశం పార్టీ నాయకులు మాదిరాజు లక్ష్మణరాజు (పతిరాజు) దరఖాస్తు చేశారు. సోమవారం పతిరాజు కూటమి నాయకులు, బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, వందలాది మంది కార్యకర్తల తో కలిసి బోయకొండకు చేరుకున్నారు. పాలక మండలి సభ్యులుగా దరఖాస్తు పత్రాన్ని ఈవో ఏకాంబరంకు అందజేశారు.శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానం కమిటీలో 13 మంది సభ్యులు నియమించడం జరుగుతుంది. ఇందులోసభ్యులుగాఉన్నఒకరినిచైర్మనుగా ఎన్నుకుం టారు. కూటమి ప్రభుత్వం తరఫున బోయకొండ ఆలయ కమిటీ చైర్మనుగా లక్ష్మణ రాజును ఖరారు చేయడంతో ఆయన సభ్యులుగా నామినేషన్ వేశారు.ఈనెల 27 తేది వరకు నామినేషన్ పత్రాలను ఈవో ఏకాంబరం స్వీకరించనున్నారు.ఆ తరువాత చైర్మన్, సభ్యులను ఎన్నుకొనున్నారు.ఈ సందర్భంగా పతిరాజు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చల్లా రామచంద్రా రెడ్డి ఆదేశానుసారం శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానం సభ్యులుగా దరఖాస్తు చేసినట్లు తెలిపారు.బోయకొండ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుగా కృషి చేస్తానని పేర్కొన్నారు.ఇదిలా ఉండగా చౌడేపల్లి మండలం,శెట్టిపేట గ్రామపంచాయతీ, ఎర్రగానిపల్లికి చెందిన మాదిరాజు లక్ష్మణరాజు రైతు కుటుంబంలో జన్మించారు.స్థానికంగా విద్యాభ్యాసాన్ని పూర్తి చేశారు.జీవనోపాధి కోసం బెంగళూరుకు వెళ్లారు. అక్కడ చిన్నచిన్న వ్యాపారాలు చేస్తూ రియల్ ఎస్టేట్ రంగంలోకి దిగారు.అన్ని కలిసి రావడంతో ఆర్థికంగా బాగా ఎదిగారు.తన సొంత గ్రామానికి,తన కులానికి, పేద,బడుగు,బలహీన వర్గాలకు అనేక సేవా కార్యక్రమాలు చేసి ఆర్థిక సహాయ సహకారాలు అందించారు. తొలి నుండి తెలుగుదేశం పార్టీకి వీరాభిమానిగా పతిరాజు కొనసాగారు.పుంగనూరునియోజవర్గంనుండి తెలుగు దేశం పార్టీ తరఫున పోటీ చేసిన ఎమ్మెల్యే అభ్యర్థులకు లక్ష్మణ రాజు అన్ని సహాయ,సహకారాలు అందించేవారు. టిడిపికిబాగాకష్టపడినఈయన సేవలను గుర్తించి ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ బోయకొండ ఆలయ కమిటీ చైర్మనుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రులు నారాలోకేష్,మండిపల్లిరాంప్రసాద్‌రెడ్డి,నియోజకవర్గ టిడి పిఇంచార్జ్‌చల్లా రామచంద్రారెడ్డి అవకాశాన్ని కల్పించారు.



## పెద్దూరు నందీశ్వరుడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న కస్తూరి



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గం చిట్వేలి మండలంలోని పెద్దూరు గ్రామం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కస్తూరి కోటేశ్వర చౌదరి (గడ్డి కోటి) ఆహ్వానం మేరకు పెద్దూరు గ్రామంలోని శివాలయం నందు గల నందీశ్వరుడికి కస్తూరి కోటేశ్వర చౌదరి వెండి నాగపడిగలు సమర్పించిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాధ నాయుడునీ ప్రముఖ పారిశ్రామిక వేత్త మాచి నేని విశ్వేశ్వర నాయుడుని మరియు ముఖ్య నాయకులను ఘనంగా సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు, పెద్దూరు గ్రామ ప్రజలు. ఈ కార్యక్రమంలో కస్తూరి విశ్వనాధ నాయుడు తో పాటు ఐదు మండలాలలోని పలువురు ముఖ్య నాయకులు బంధుమిత్రులు పాల్గొనడం జరిగినది.



## నందలూరు ఎస్ఐకి అత్యుత్తమ పురస్కారం



**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండల సబ్ ఇస్పెక్టర్ మల్లికార్జున రెడ్డి 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి, అన్నమయ్య జిల్లా ఎస్ పి విద్యా సాగర్ నాయుడు చేతుల మీదుగా పోలీస్ అత్యుత్తమ పురస్కారం. అందుకున్నారు. మండలంలోశాంతి భద్రతలు అదుపు చేయడంలో తనదైన శైలిలో మార్పులు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. మండల కేంద్రంలో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ మధ్య కాలం లో జరిగిన రెండు అతి పెద్ద దొంగతనాల తన సిబ్బందితో కలిసి సుమారు 25 లక్షల విలువ చేసే బంగారం పట్టుకోవడంవంటి జరిగింది. దీనికి జిల్లా స్థాయి అధికారులు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

## బోయకొండ చైర్మన్ పదవిని వాల్మీకులకే కేటాయించాలి

లేనియెడల పెద్దఎత్తున ఆందోళనలు చేపడుతాం – వాల్మీకి మహాసేన స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్తరాశి హరికృష్ణ స్పష్టం

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** చిత్తూరు జిల్లా,పుంగనూరు నియోజకవర్గం, చౌడేపల్లి మండలం దిగువపల్లి పంచాయతీలో వెలసిన శక్తి స్వరూపిణి శ్రీబోయకొండ గంగమ్మ ఆలయ కమిటీ చైర్మన్ పదవిని వాల్మీకి/బోయలకు కేటాయించాలని వాల్మీకి మహాసేన స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్తరాశి హరికృష్ణ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా బోయకొండ గంగమ్మ ఆలయ కమిటీ చైర్మన్ పదవిని ఆశిస్తూ వాల్మీకులు భంగపాటుకు గురవుతున్నారన్నారు.ప్రభుత్వాలు మారుతున్న వాల్మీకుల తలరాతలు మారలేదన్నారు.ఎన్నికల ముందు బోయకొండ ఆలయ కమిటీ చైర్మన్ పదవిని వాల్మీకులకు ఇస్తామని హామీ ఇస్తారని, గెలిచిన అనంతరం ఆ పదవిని అగ్రవర్ణాలకు కేటాయించడం ఆనవాయితీగా మారిందని ఆరోపించారు.



వాల్మీకులను తమ స్వార్థం కోసం రాజకీయ పార్టీలు బలి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.2024 ఎన్నికల్లో సైతం ముగ్గురు ఎమ్మెల్యేలు,ఒక ఎంపీ,ఒక ఎమ్మెల్సీ మాత్రమే వాల్మీకుల నుండి ఎన్నికయ్యారన్నారు.అనంతరం నామినేటెడ్ పదవులు కేటాయింపులలో వాల్మీకులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు.అంతే కాకుండా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని దశాబ్దాలుగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను విజ్ఞప్తి చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.గత వైసిపి ప్రభుత్వం ఎస్టీ జాబితాలో చేర్చకుండా మోసం చేసిం దని,ప్రస్తుత కూటమి ప్రభుత్వం అదే విధానాన్ని అవలంబిస్తోందని విమర్శించారు. వాల్మీకులు అన్నివిధాల వెనుకబడి పోతున్నారని,ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వారి అభ్యున్నతికి కృషి చేయాలని వెల్లడించారు.ఇకపోతే బోయకొండ గంగమ్మ ఆలయ చైర్మన్ పదవిని వాల్మీకులకు కేటాయించేంత వరకు అన్నివాల్మీకి సంఘాలుకలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఒకవేళ ఆ పదవిని వాల్మీకులకు కేటాయించకపోతే ఆలయ ముఖద్వారానికి తాళాలు వేస్తామని ఆయన హెచ్చరించారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి బోయకొండ ఆలయ కమిటీ చైర్మన్ పదవిని వాల్మీకులకు కేటాయించి వారి చిరకాల ఆకాంక్షను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు.

## బొప్పాయి రైతులకు న్యాయం చేయాలని రైతు సంఘం డిమాండ్




**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు నియోజకవర్గంలో బొప్పాయి రైతులు గత నెల రోజులుగా గిట్టుబాటు ధర కోసం ఆందోళన చేస్తున్నారని దానికి స్పందించి ఆగస్టు 1న జిల్లాకలెక్టర్ చామకూరి శ్రీధర్, రైతుల తోనూ, వ్యాపారస్తులతో షేట్లతో సమావేశమై కనీస ధర తొమ్మిది రూపాయలు అమలు చేయాలని ఆరో తేదీ నుండి పది రూపాయలు అమలు చేయాలని నిర్ణయించారు. ఐదో తేదీ వరకు తొమ్మిది రూపాయల అమలు చేసి ఆరో తేదీ నుండి కలెక్టర్ నిర్ణయాన్ని దిక్కరించి 8 రూపాయల నిర్ణయించారు. ఎనిమిదో తేదీ సబ్ కలెక్టర్ జోక్యం చేసుకొని దళారులు రైతులను సమావేశపరిచి తొమ్మిది రూపాయలు కొనసాగించాలని లేకుంటే చర్య తీసుకుంటామని హెచ్చరించిపోయారు. వారం రోజులు పదిమంది దళారులు మాత్రమే 9 రూపాయల కొనసాగించి ఇతరులు 8 రూపాయలని రైతులను ఇక్కట్లకు గురి చేసారు. గేట్లు పెట్టి క్రాస్ చెక్ చేస్తామని హెల్ప్ లైన్ పెట్టిన దళారులు ప్రభుత్వ ఆదేశాలు అమలు చేయకుండా ఏడు రూపాయలకు అందరూ తగ్గించి రైతుల్ని మోసం చేస్తున్నారని సోమవారం సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపుతూ సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.కలెక్టర్‌నిర్ణయించిన పది రూపాయలు అమలు చేయాలని ఇలా అమలు చేయని వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సూటు పేరుతో రైతుల నుంచి టన్నుకు 100 కేజీలు రాబట్టుకొంట్టున్నారని అది రద్దు చేయాలన్నారు. పే స్లిప్పులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూడు నాలుగు నెలలకు పట్టీలు వేస్తున్నారని రైతులను మోసం చేస్తున్నారని కచ్చితంగా రైతు పేరు లేదు కానీ దళారి పేరు లారీ నెంబరు కాటా టన్నులు ధర గ్రామము మండలం పేరుతో రైతులకు రిసిప్టు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బొప్పాయి మండి లకు లైసెన్స్ విధానం అమలు చేయాలని కోరారు. దళారుల సిండికేట్ ఐ ధర తగ్గిస్తున్నారని, అందువల్ల ప్రభుత్వం జోక్యం చేసుకొని మార్కెట్ ద్వారా కనీస ధర



15 రూపాయలునిర్ణయించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయాలపై సబ్ కలెక్టర్‌తో చర్చించగా ఈరోజే అధికారులతో సమావేశమై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పుడు దాకా హెచ్చరిక మాత్రమే చేశామని యాక్షన్ ప్లాన్ అమలు చేస్తామని కచ్చితంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు, చిట్వేల్ రవి కుమార్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు పంది కాళ్ళ మణి, రైతు సంఘం చిట్వేలు మండలం కన్వీనర్ ఏదో ఒకటి ఆదినారాయణ, కో కన్వీనర్, శివకృష్ణ చౌదరి, ఈశ్వరయ్య, వెంకటరత్నం, మనోహ్రైల్వే కోడూర్ రైతు సంఘ నాయకులు, సుబ్బరాజు, కే బాల, వి హరిబాబు, ఓబులవారిపల్లి మండలం నాయకులు, శివ కుమార్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికే టీ తాగుదాం చర్చించుకుందాం

### ఏపీజీఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి లక్ష్మి ప్రసాద్




**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గాన్ని అన్వేషిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే.ఆర్. సూర్య నారాయణ నూతనంగా టీ తాగుతూ చర్చించుకుందాం అనే కార్యక్రమాన్ని ప్రారంభించార న్నారు. ఈ కార్యక్రమం ఈనెల 5వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిం చాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం అన్నమయ్య జిల్లా వైద్య శాఖ ఉద్యోగులతో రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం అనే కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మి ప్రసాద్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు ఉద్యోగులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గత పాలకులు ఉద్యోగులకు రావలసిన పి ఆర్ సి అరియర్,డి. ఎ .అరియర్ వాటిని పట్టించు కోలేదు అలాగే 3 సంవత్సరాల సరెండర్ లీవ్స్ పెండింగ్ ఉన్నాయి. ఉద్యోగులను పట్టించుకోని ప్రభుత్వాలు మనకెందుకని మనం నూతనంగా కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పైబడిన ఇంకా ఉద్యోగుల సమస్యలపై స్పందించకపోవడం ఆవేదన కలిగిస్తున్నది అన్నారు. ఇప్పటికే ఉద్యోగులకు సుమారు 25 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం బకాయి ఉందని ఈ మొత్తాన్ని ఎలా తీరుస్తారో అర్థం కావడం లేదన్నారు. దీంతోపాటు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేస్తున్న ఏకైక యూనియన్ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘమే అన్నారు. రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం కార్యక్రమంలో కూడా ఏదైనా ఉద్యోగ సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సత్వరం జిల్లా అధికారులతో మాట్లాడి పరిష్కారం కి కృషి చేస్తానని జిల్లా అధ్యక్షులు లక్ష్మి ప్రసాద్ హామీ ఇచ్చారు. ప్రభుత్వంపై వ్యతిరేకంతో తాము ఎలాంటి కార్యక్రమాలు చేపట్టడం లేదని ప్రభుత్వం ఉద్యోగుల సమస్య లను పరిష్కరించాలని ఉద్దేశంతోనే సానుకూలంగా రండి టీ తాగుతూ మాట్లాడు కుందాం అనే కార్యక్రమం ద్వారా ఉద్యోగుల సమస్యలను కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నామని ఆయన అన్నారు. గడచిన ఐదు సంవత్సరాల కాలంలో రిటైర్డ్ అయిన ఉద్యోగులకు ఇంతవరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందలేదని వారు వారి పిల్లలకు వివాహాధి కార్యక్రమాలు చేసుకోలేక నానా ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాలను ప్రభుత్వం గుర్తించి ఉద్యోగులకు మండల కేంద్రం లో కాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను ఇళ్ల స్థలాల రూపంలో ఉద్యోగులకు ఇచ్చి వారికి ఇవ్వాల్సిన బకాయిలను జామచేసుకొని ఇటుఇల్లు,అటుప్రభుత్వ బకాయిలు రెండు నెరవేరుతాయి అని రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాలమేరకు జిల్లా అధ్యక్షులు ఉద్యోగులతో చెప్పారు దీనికి అందరు ముక్తకంఠంతో ఏకగ్రీవం తెలిపారు. సత్వరం ఉద్యోగుల బకాయిల చెల్లింపుకు మార్గాన్ని ఆలోచించాలనిఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అన్నమయ్య జిల్లాఉద్యోగులు కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మీప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలాజీ, రాయచోటి తాలూకాఅధ్యక్షులు ఓ సాయికుమార్,కార్యదర్శి సుజిత్ డాల్ , పెన్షనర్ సంగం అధ్యక్షులు రాజామరియు వైద్య , ఆరోగ్య శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

# శ్రీ బోయకొండ గంగమ్మ తల్లికి సేవచేసే భాగ్యం కల్పించాలి

### - పాలడుగు రెడ్డెప్పనాయుడు,పాలడు గు సుభాషిని వెల్లడి - ఆలయ పాలకమండలి సభ్యత్వానికి దరఖాస్తు దాఖలు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** పుంగనూరు నియోజకవర్గం,చౌడేపల్లి మండలం,దిగువపల్లిలో వెలసి ఉన్న శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయ పాలకమండలి సభ్యులుగా తెలుగుదేశం పార్టీకి చెందిన పాలడుగు రెడ్డెప్ప నాయుడు,ఆయన సతీమణి పాలడుగు సుభాషిని దరఖాస్తు చేశారు. సోమవారం తన స్వగ్రామం నుండి వందమంది టిడిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులతో కలిసి శ్రీ బోయకొండ ఆలయానికి చేరుకున్నారు. ఈవో ఏకాంబరంకు రెడ్డెప్ప నాయుడు,సుభాషిని ఇద్దరూ తన నామినేషన్ పత్రాలని అందజేశారు. గత 20 సంవత్సరాలుగా రెడ్డెప్ప నాయుడు తెలుగుదేశం పార్టీ వీరాభిమాని,ముఖ్య కార్యకర్త, నాయకుడిగా కొనసాగుతున్నారు. పుంగనూరు నియోజకవర్గటిడిపిఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డికి ప్రధాన అనుచరుడిగా గుర్తింపు పొందారు. గత వైసిపి ప్రభుత్వంలో ఈయనపై అనేక అక్రమ కేసులు,దాడులు జరిగాయి. తెలుగుదేశం పార్టీకి ఎంతో నిజాయితీ,క్రమశిక్షణ గల నాయకుడిగా రెడ్డెప్ప నాయుడుకు శ్రీ బోయకొండ ఆలయ పాలకమండలిలో ప్రాధాన్యతనివ్వాలని టిడిపి నాయకులు,కార్యకర్తలు కోరుతున్నారు.

# యానాదులకు న్యాయం చేస్తామని తహసీల్దార్ హామీ

### - ఆధార్,రేషన్ కార్డులతోపాటు ఇంటి స్థలాలను కేటాయిస్తామని వెల్లడి - హర్షం వ్యక్తం చేసిన సిపిఐ నాయకులు

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని రామసముద్రం మండలం, అరికెల గ్రామానికి సమీపంలో ఉన్న అడ్డకొండలో నివసిస్తున్న యానాదులకు ఆధార్,రేషన్ కార్డులు ఇవ్వాలని,ఇంటి స్థలాలు కేటాయించాలని తహసిల్దారునుసిపిఐనాయకులు కోరారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణప్ప,నియోజకవర్గ కార్యదర్శి మురళిలు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా సమాజానికి దూరంగా యానాది కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయని,వీరు సమాజానికి దూరంగా ఉండటం వల్ల విద్యా, వైద్యం,ఉపాధి అందడం లేదన్నారు. వీరికి ఆధార్ కార్డులు,రేషన్ కార్డులు లేవని,రేషన్ బియ్యం కూడా కొనుక్కొని తినేటటువంటి దౌర్భాగ్యం పరిస్థితిలో ఉన్నారన్నారు. యానాదుల సమస్యను గత పది రోజులుగా సిపిఐ నియోజకవర్గ నాయకత్వంపరిశీలనచేస్తూవీరి సమస్యలను రామసముద్రంఎమ్మార్వోదృష్టికి తీసుకొచ్చామని, ఇందుకు ఎమ్మార్వోసానుకూలంగాస్పందించి వారికి వెంటనే




ఆధార్,రేషన్ కార్డును మంజూరు చేయిస్తామని ,ఆతర్వాతఇంటి స్థలాలను కేటాయిస్తామని హామీ ఇవ్వడం కూడా జరిగిం దన్నారు. యానాదులు పట్ల మంచి మనసుతో వారి సమస్యలు పరిష్కారం చేస్తామన్నఎమ్మార్వోకిసిపిఐ మరియు యానాదులు పక్షాన కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు రమణారెడ్డి,రామ్మూర్తి మరియు రామసముద్రం మండల కార్యదర్శి మోహన్ రెడ్డి,రెడ్డి శేఖర్, వేణు,కిషోర్,హరి తదితరులు పాల్గొన్నారు.

# షూటింగ్ బాల్‌కు విద్యార్థిని సంధ్య ఎంపిక



**తంబళ్లపల్లె మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండలం కన్నె మడుగు హై స్కూల్ టెన్త్ క్లాస్ విద్యార్థిని టి సంధ్య జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ కన్వీనర్ నరసింహులు, జిల్లా కార్యదర్శి గౌతమ్, రాష్ట్ర షూటింగ్ బాల్ సెక్రెటరీ పరుశురాముడు తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ 25, 26 తేదీలలో వశిష్ట ఇంగ్లీష్ మీడియం స్కూల్లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో సంధ్య పాల్గొని ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. బీహార్ రాష్ట్రంలోని బుద్ధగయ లో జరిగే 44వ జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలలో సంధ్య పాల్గొంటుందని హై స్కూల్ హెడ్మాస్టర్ మదన్మోహన్, పిడి ఖాదర్ బాషా, ఎస్ ఎం సి చైర్మన్ రెడ్డి శేఖర్ లు తెలిపి జాతీయ పోటీలకు సంధ్య ఎంపిక కావడంపై హర్షం వ్యక్తం చేశారు.

# విరగబూసిన బ్రహ్మ కమలాలు

### - ఆసక్తిగా తిలకిస్తున్న ప్రజలు

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** పట్టణంలోని కరెంట్ కాలనీ నందు నివాసం ఉంటున్న తుమ్మగింజల వెంకటరమణ ఇంటి ఆవరణంలో బ్రహ్మ కమలాలు విరగబూశాయి. సహజంగా ఒకటి,రెండు,మూడు పూలు మాత్రమే ఇవి పూస్తాయి,అలాంటిది తుమ్మగింజలు వెంకటరమణ ఇంటి ఆవరణంలో చాలా పూలు పూయడంతో,ఈ పూలను చూడడానికి పట్టణ ప్రజలు పెద్దఎత్తున తరలివస్తున్నారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ మా ఇంటి ఆవరణంలోబ్రహ్మ కమలం చెట్టు ఉందని,సాధారణంగా ఒకటి నుండి మూడు పూలు మాత్రమే వస్తాయని అలాంటిది,ఈ ఏడాది చాలా ఎక్కువ సంఖ్యలో పూలుపూసాయన్నారు. ఈ అరుదైన దృశ్యానికి మా ఇల్లు వేదిక కావడంఎంతో ఆనందంగాఉందనిఆయనతెలిపారు. అదేవిధంగా ఈ బ్రహ్మ కమలాల అద్భుత దృశ్యాన్ని పట్టణ ప్రజలు తమ చారవాణిలలో తీపిగుర్తుగా బంధిస్తున్నారు.





# విశ్వం కళాశాలలో రీసెర్చ్ ఫండింగ్ ఏజెన్సీపై అవగాహన సదస్సు

### – హాజరైన డి.ఆర్.డి.ఓ సైంటిస్ట్ డాక్టర్ టి.రామ్ ప్రభు



**కురబలకోట,మేజర్‌న్యూస్** : కురబలకోట మండలం,అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాల నందు గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి ఆధ్వర్యంలో అధ్యాపకులకు ఫండింగ్ ఏజెన్సీపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డి.ఆర్.డి.ఓ సైంటిస్ట్ డాక్టర్ టి.రామ్ ప్రభు (బెంగళూరు) మాట్లాడుతూ ఫండింగ్ ఏజెన్సీ గురించి క్లుప్తంగా వివరిస్తూ ఇంజనీరింగులో ఫండింగ్ స్కీమ్స్ మరియు డిపార్ట్మెంట్ వారీగా ప్రపోసల్ ప్రాసెస్,ఇంకా డిఫెన్స్,స్పేస్,ఎనర్జీ అగ్రికల్చర్ తదితర సెక్టార్లలో ఫండింగ్ రకాల విశిష్టత గురించి తెలిపారు.ఉమెన్స్ లీడర్ షిప్,పిడిఎఫ్,టీచర్స్ అసోసియేషన్ షిప్ ఫర్ రీసెర్చ్ ఎక్సలెన్స్,సోసియల్ సైన్స్ రీసెర్చ్ ఫండింగ్ ఏజెన్సీరూపురేఖలవిశ్లేషణఅంశాలను వివరించారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత కోర్పిరేట్ యుగంలో కేవలం రీసెర్చ్ ఫండింగ్ ఏజెన్సీల ద్వారా విద్యా విధానంలో వినూత్నమైన మార్పులు వస్తాయని ఇందుకు అధ్యాపకులు తన నైపుణ్యాలను పెంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సైంటిస్ట్ డాక్టర్ టి.రామ్ ప్రభు,ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎస్ గౌస్ బాషా,అన్ని విభాగాల డీన్స్,వివిధ విభాగాధిపతులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.



# రెడ్డి సంక్షేమ సంఘానికి నూతన అధ్యక్ష,కోశాధికారుల ఎంపిక

### అధ్యక్షుడిగా జి.రవికుమార్ రెడ్డి,కోశాధికారిగా వై.గిరిధర్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక – సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి వెల్లడి





**మదనపల్లె,మేజర్‌న్యూస్** : మదనపల్లి రెడ్డి సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులుగా గుడిబండ రవికుమార్ రెడ్డిని నియమిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.సోమవారం సాయంత్రం బెంగుళూరు రోడ్డు నందు గల రెడ్డి సంక్షేమ సంఘం కార్యాలయంలో అత్యవసర కమిటీ సమావేశం ప్రధాన కార్యదర్శి డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో గతంలో అధ్యక్షులుగా కొనసాగిన డాక్టర్ ద్వారక నాథ్ రెడ్డి తన పదవికి రాజీనామా చేస్తూ పత్రిక ప్రకటన విడుదల చేసిన నేపథ్యంలో ఆ అంశంపైన రెడ్డి సంక్షేమ సంఘం సమావేశంలో చర్చించి ఆయన రాజీనామాను అమోదించారు. ఆయన స్థానంలో నూతన అధ్యక్షులుగా గుడిబండ రవికుమార్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అలాగే గౌరవ అధ్యక్షులుగాటి.రామచంద్రా రెడ్డి,కోశాధికారి వై.గిరిధర్ రెడ్డి, సంఘం కో-ఆర్డినేటరుగా ఎన్.సాంబశివా రెడ్డి నూతనంగా ఎన్నిక కాబడిన సభ్యులు వి.జనార్ధన్ రెడ్డి, జి.కోదండ రామిరెడ్డి, బి.రామ కృష్ణారెడ్డి,నాగ సుబ్బారెడ్డి, ద్వారకనాథ్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి,శేషాద్రి రెడ్డి,ఎం.సుబ్రహ్మణ్యం రెడ్డి,ఎస్.మాధవరెడ్డి, రామ లింగారెడ్డిలను ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మదనపల్లి రెడ్డి సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులు గుడిబండ రవి కుమార్ రెడ్డి నేతృత్వంలో కమిటీ సభ్యులందరి సహకారంతో అడ్డంకులను అధిగమించి అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.అలాగే కొత్తగా ఎన్నికైన సభ్యులు అందరికి శుభాకాంక్షలు తెలిపారు.సంఘం పురోభివృద్ధికి సభ్యులందరితో సమన్వయం చేసుకొని ముందుకు సాగుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు సాంబశివా రెడ్డి,జాయింట్ సెక్రటరీ కే.సుధాకర్ రెడ్డి,తట్టి శ్రీనివాసులురెడ్డి,కరుణాకర్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు సుబ్బారెడ్డి,రామలింగారెడ్డి,జయచంద్రా రెడ్డి,రంగా రెడ్డి,నాగేశ్వర్ రెడ్డి,వేణుగోపాల్ రెడ్డి,ఉదయ్ కుమార్ రెడ్డి,సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# గ్యారేజ్ కార్మికులను మోసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### – ఏఐటీయూసీ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి షేక్ ముబారక్ డిమాండ్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఆర్టీసీ టూ డిపోలో పనిచేస్తున్న గ్యారేజ్ కార్మికులను మోసం చేస్తున్న అయ్యప్ప సొసైటీ (బసవరాజు)పై చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ మదనపల్లె నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి షేక్ ముబారక్ డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక డిపో వద్ద కార్మికులతో కలిసి ఏఐటియుసి నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా షేక్ ముబారక్ మాట్లాడుతూ గ్యారేజీలో పనిచేస్తున్న కార్మికుల వద్ద హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకులో శాలరీ అకౌంటులో ఓపెన్ చేసి ఆ పాస్ బుక్స్,ఏటీఎం కార్డులను కాంట్రాక్టర్ తన వద్దనే ఉంచుకొని ప్రతి నెల వారి అకౌంట్లో జీతం వేస్తూ తిరిగి ఆ డబ్బును కాంట్రాక్టర్ విత్ డ్రా చేసుకొని ఒకరి అకౌంట్లో డబ్బు వేసి ఆ డబ్బును పంచుకోమని కార్మికులకే చెప్పిప్రతినెలావారికి పడే జీతాల నుంచి దాదాపుగా 2000రూపాయలు కాజేస్తున్నాడని విమర్శించారు. ఇన్ని సంవత్సరాల నుంచి కార్మికుల నుంచి కాల్ చేసిన డబ్బులను రికవరీ చేసి కార్మికులకు పంచాలని,అలాగే సదర్ కాంట్రా క్టరుపైన చర్యలు తీసుకొని బ్లాక్ లిస్టులో పెట్టాలని డిఎంని కలిసి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.గ్యారేజీలో పనిచేస్తున్న స్వీపర్లకు పెండింగులో ఉన్న మార్చి నెల జీతాన్ని వెంటనే వారి అకౌంట్లలో జమ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శ్రీనివాసులు, నాయుడు, ఎస్.మస్తాన్ ,కే.రామచంద్ర రెడ్డి,కే.శంకరప్ప, టి.సరస్వతి ,రెడ్డెమ్మ మరియు కార్మికులు పాల్గొన్నారు.

# తేనేటి విందుకు హాజరైన చమర్తి



**సుండుపల్లి,మేజర్‌న్యూస్** : సోమవారం సుండుపల్లి మండలం నందు పర్యటిస్తూ పించ గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు చిన్న సిద్ధులు ఆహ్వానం మేరకు తేనేటి విందుకు రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు హాజరయ్యారు. అనంతరం వారితో రాజకీయంగా పలు విషయాలపై చర్చించిముడుంపాడు గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరించాలని చమర్తిని కోరగా ఆయన సానుకూలంగా స్పందించడం జరిగినది.ఈ కార్యక్రమంలో సుండుపల్లె మండల టిడిపి అధ్యక్షుడు కల్లె రెడ్డప్ప, మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు నాయుడు, శివరాం నాయుడు, మాజీ టిడిపి అధ్యక్షుడు శివకుమార్ నాయుడు,ప్రసాద్ రాజు, గుణ, రైతు సంఘం అధ్యక్షుడు సుబ్బరామ రాజు, సురేష్ పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా మల్లయ్య కొండలో కుంభాభిషేకం

**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్** : తంబళ్లపల్లె మండల కేంద్రం సమీపంలోని మల్లయ్యకొండ పై సోమవారం ఆలయ ఈవో ముని రాజా, రికార్డు అసిస్టెంట్ కొండకిట్టల ఆధ్వర్యంలో మహాశివునికి కుంబాభిషేకంతోపాటు వరుణ యాగం అత్యంత వైభవపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లయ్య కొండ శివాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూపదీపనైవేద్యాలు,కర్పూరహారతులుసమర్పించికుంభాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ప్రధాన అర్చకులు చే వరుణ యాగంనిర్వహించారు.ఈసందర్భంగాఈకార్యక్రమాలకు తంబళ్లపల్లె నియోజకవర్గంతోపాటుఇతరజిల్లాలనుండివందలాదిగా భక్తులు హాజరై కుంబాభిషేకంతోపాటువరుణయోగంలోపాల్గొనిస్వామివారికిప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



# అనుమతి లేకుండా వాటర్ షెడ్ పనులపై ఫిర్యాదు

**ములకలచెరువు మేజర్‌న్యూస్** : తంబళ్లపల్లె మండలం గుండ్లపల్లి పంచాయతీ లోని రెడ్డప్ప నాయుడు తోపాటు కొందరు రైతుల భూముల్లో అనుమతి లేకుండా వాటర్ షెడ్ పనులు చేపడుతున్నారని రెడ్డప్ప నాయుడు తంబళ్లపల్లి ఇంచార్జ్ దాసరిపల్లి జయ చంద్ర రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ విషయమై జయచంద్రారెడ్డి భూముల రైతులతో మాట్లాడి రైతుల అనుమతి లేకుండా వైకాపానాయకులుపనులు ఎలా చేస్తారని తీవ్రంగా స్పందించారు. అనంతరం వాటర్ షెడ్ పిఓ కాజా మొహిద్దిన్ ను వివరణ కోరగా పీవో స్పందిస్తూ రైతుల అనుమతి లేనిదే వాటర్షెడ్ పనులు నిర్వహించరాదని అలా చేస్తే బిల్లులు చెల్లింపుజరగదనివివరణఇచ్చారు.ఈ విషయమై బాధిత రైతులు మాట్లాడుతూ మా భూములు వ్యవసాయానికి పనికి రాకుండా ఎక్కడపడితే అక్కడ అనుమతి లేకుండాతవ్వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మా భూముల్లో తవ్వకాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని జయచంద్ర రెడ్డికి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

